APTEL/25/A2326

# ప్రజలకి చేరువ

సామాన్యుడి ఆయుధం




ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ బుధవారం 12-11-2025 సంపుటి : 1 సంచిక : 68 ఎడిటర్ : కుమార్ పేజీలు : 4 వెల రు : 4/-

Ongole | Srikakulam | Vizianagarm | Visakhapatnam | Rajahmundry | Kakinada | Elugu | Vijayawada | Guntur | Kurnool | Kadapa | Chittore | Warangal | Srikakulam | Hyderabad | Mehabubanagar

# ఆంధ్ర ప్రదేశ్ ను హైటెక్ ఇండస్ట్రీగా చేస్తా

## ముఖ్యమంత్రి చంద్రబాబు














**పీసీ పల్లి/కనిగిరి ప్రజలకి చేరువ ప్రతినిధి**

ఆంధ్రప్రదేశ్ ను హైటెక్ ఇండస్ట్రీ గా చేసే బాధ్యత తనదని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు మంగళవారం పీసి పల్లి మండలం గుంటూరు లింగన్నపాలెంలో సూక్ష్మ తరహా పరిశ్రమల పార్కును ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభోత్సవం చేశారు. ఈ ప్రారంభోత్సవం సభలో భాగంగా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ నిరుద్యోగాన్ని నిర్మూలించాలంటే పరిశ్రమలను నెలకొల్పడమే తన ధ్యేయం అని అన్నారు. ఇక్కడ చదువుకొని ఇతర దేశాలకు వెళ్లి ఉద్యోగాలు చేసే దానికంటే కనిగిరి ప్రాంతంలో పరిశ్రమలు నెలకొల్పినట్లైతే బిటెక్ ఎంటెక్ చేసిన వారందరూ ఇక్కడనే ఉద్యోగాలు చేయడానికి వీలుంటుందని చంద్రబాబు అన్నారు గతంలో రిలయన్స్ కు సంబంధించిన ఫ్యాక్టరీ నిర్మాణాన్ని ఈ ప్రాంతంలోనే నెలకొల్పడానికి అవకాశం ఇవ్వడం జరిగిందన్నారు. కనిగిరి మాదిరి రాయలసీమ కోస్తా ఆంధ్రాలో పరిశ్రమలు పెట్టి నిరుద్యోగాన్ని నిర్మూలన చేయడమే నా వంతు అని చంద్రబాబు అన్నారు. ఓర్వకల్లు కర్నూలు లో డ్రోన్ సిటీ ఉంది అని దాని ద్వారా మెడిసిన్ మీ ఇంటికి వచ్చే ఏర్పాటు భవిష్యత్తులో చేయడం జరుగుతుందన్నారు. పొలాల్లో తెగుళ్లు రాకుండ నివారణకు డ్రోన్ సిటీ ఉపయోగపడుతుందన్నారు తిరుపతిలో డ్రోన్ సిటీ పెద్ద కంపెనీ ఏర్పాటు చేయడం జరుగుతుంది ఆ కంపెనీ ద్వారా సంబంధించిన వస్తువులు ఇతర దేశాలకు కూడా ఎగుమతి ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ముందు ముందు ఆటోమొబైల్ ద్వారా ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది అని అన్నారు. మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా సాఫ్ట్ వేర్ ఉద్యోగాలు చేయువారు విమానాలు మరియు హెలికాప్టర్లు తయారు చేయడం ఈ ప్రాంతం నుంచి జరిగేటట్లు రూపకల్పన చేయడం జరుగుతుందన్నారు. ఎలక్ట్రికల్ కారు తీసుకొని సోలార్ ద్వారా తక్కువ కరెంటుతో కారును ఉపయోగించవచ్చు అన్నారు లేటెస్ట్ టెక్నాలజీ కి సెల్ ఫోన్ ఎంతో ఉపయోగమన్నారు . ఫ్యాక్టరీ నుండి కరెంటు కూడా వినియోగించుకోవచ్చు అన్నారు .రిలయన్స్ కంపెనీ ద్వారా సోలార్ పెరుగుతున్న నేపథ్యంలో ఇండో ఎనర్జీ పెరుగుతున్న కరెంట్ బిల్లులో ఇబ్బందులేకుండా తక్కువ ఖర్చుతో గ్రీన్ ల్యాండ్ గా సోలార్ ను ఉపయోగించుకోవచ్చు అన్నారు .35 సంవత్సరాల క్రిందటనే ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ గురించి అప్పట్లో నేను మాట్లాడితే నన్ను తప్పుగా అర్థం చేసుకున్న వారు ఇప్పుడు వారే ఫోర్ ట్వంటీ గా మిగిలిపోయారు అన్నారు. క్వాంటం కంప్యూటర్ ను అమరావతికి తీసుకొని వచ్చి క్వాంటం మిషన్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం ద్వారా మన రాష్ట్రం నుంచి క్వాంటం కంప్యూటర్ ఉత్పత్తులను ఇతరులకు ఎగుమతి చేసే విధంగా ప్రయత్నాలు జరుగుతున్నాయి అన్నారు .ఈ వారంలో 99 కంపెనీలు ప్రారంభోత్సవం జరిగిందన్నారు. అత్యధిక స్థాయిలో 25 సంస్థలకు 25 వేల 695 కోట్లు రావడం జరిగిందన్నారు .74 సంస్థలకు 2 లక్షల 39 వేల కోట్లు వచ్చాయన్నారు. తద్వారా 2 లక్షల మందికి ఉద్యోగాల ద్వారా ఉపాధి కల్పించడం జరిగిందన్నారు .కోస్తా ఆంధ్రాలో గ్రీన్కో అలయన్స్ బే ఆర్క్ సోలార్ సంస్థలను ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. ఇంతవరకు 50 పార్కులు పూర్తి చేశామని 87 ప్రాంతాలలో 70 చేయాలి అని అన్నారు .175 నియోజకవర్గాలలో ప్రతి కుటుంబానికి ఒక పారిశ్రామికవేత్తను చేయడమే నా లక్ష్యమని చంద్రబాబు అన్నారు .లోకేష్ పట్టు వదలని విక్రమార్కుడిల పని చేయుచున్నారు అని అన్నారు. పవన్ కళ్యాణ్ కూడా రాజకీయ అనుభవం ఉన్న మంచి తెలివిగలవారూ అని అన్నారు .వారు ఇచ్చిన సూచనల మేరకు నా నాయకత్వం ద్వారా దూసుకొని వెళ్తున్నాను అని అన్నారు .నరేంద్ర మోడీ తెచ్చిన పాలసీలలో మొదటిగా ఆంధ్రప్రదేశ్లో పెట్టడమే నా బాధ్యత అని అన్నారు .మీ శాసనసభ్యులు ఉగ్ర నరసింహారెడ్డి మంచి చిత్తశుద్ధి కలవాడని రాజకీయ అనుభవం బాగా ఉన్నది అన్నారు .ఉగ్ర నరసింహారెడ్డి ద్వారా మీ ప్రాంతంలో పరిశ్రమలు పెరిగే ఏర్పాటు ఉంటుంది అని అన్నారు. లక్ష 45 వేల కోట్ల విదేశీ పెట్టుబడులతో పరిశ్రమల స్థాపన జరుగుతుంది అని అన్నారు. ఒకప్పుడు ఏపీ అంటే గతంలో ఛీ ఛీ అన్నారు ఇప్పుడు బలే బలే అంటున్నారు .గత పాలకుల విధ్వంసంతో పరిశ్రమలు మూతబడినవి అని అన్నారు అప్పట్లో భయానక వాతావరణ సృష్టించడం జరిగిందన్నారు .గత పరిపాలన దక్షుడు వితండవాది అని తొమ్మిది వేల కోట్ల రూపాయలు కరెంటు నష్టాన్ని పారిశ్రామికవేత్తలు కట్టడం జరిగిందన్నారు. ప్రజా వేదిక కూల్చడంతో పాటు రాష్ట్రమంతా విధ్వంసాన్ని సృష్టించారు ఆదాయ వనరులు లేక ఇబ్బందులు పెట్టారు చివరిగా రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిన గతి ఆ పాలకులకే దక్కింది అన్నారు ఇప్పుడు మనం కష్టపడుతున్నాం రాష్ట్రాన్ని చక్క దిద్దుతున్నాం రాబోయే రోజుల్లో ఇబ్బందులు ఉండవని ఈ వారం అంతా కష్టపడుతున్నామని అన్నారు. పెట్టుబడులు వెల్లువతో 20 లక్షల మందికి ఉద్యోగాలు ఇవ్వడానికి ముందున్నాను అని అన్నారు .పిల్లల బావి తరాల భవిష్యత్తుకు మీ ప్రాంతంలోనే ఉద్యోగాలు ఉంటాయన్నారు .సంక్షేమం అభివృద్ధి సుపరిపాలన ఏపీ బ్రాండ్ అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు














# 2026 నాటికి వెలుగొండ పూర్తిచేసి ప్రకాశం జిల్లాకు నీళ్లిస్తాం









- కనిగిరి ప్రాంతాన్ని కనక పట్టణంగా మారుస్తా.
- లింగన్నపాలెం వద్ద ఎంఎస్ఎంఈ పార్కు ప్రారంభ సభలో ముఖ్యమంత్రి
- 17 జిల్లాల్లో వర్చువల్‌గా పారిశ్రామిక పార్కుల ప్రారంభించిన ముఖ్యమంత్రి

**కనిగిరి : ప్రజలకి చేరువ**

2026 నాటికి ప్రకాశం జిల్లాకు వెలుగొండ నీళు ఇస్తానని చెప్పి ఇస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. మండలంలోని గుంటూరు లింగన్నపాలెం వద్ద ఏపీఐఐసి సంస్థ ,ఎస్ ఎం ఎస్ఈ పార్క్ ప్రారంభోత్సవానికి వచ్చిన సీఎం మాట్లాడుతూ కనిగిరి ప్రాంతాన్ని కనక పట్టణంగా మారుస్తానని అన్నారు. 17 జిల్లాల్లో వర్చువల్ గా పారిశ్రామిక పార్కులను ఇక్కడ నుండి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటికో పారిశ్రామిక వేత్తను తయారు చేసే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుందన్నారు. సౌర విద్యుత్ ఉత్పత్తిని ఇంటి నుంచే తయారు చేసుకునేలా ప్యానెల్స్ ఏర్పాటు చేస్తున్నమని తెలిపారు

14,15వ తేదీల్లో జరిగే సీఐఐ భాగస్వామ్య సదస్సులో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులకు ఎంఓయూలు చేసుకోబోతున్నాం. ఈ ఒప్పందాల ద్వారా 8 లక్షలకు పైగా ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉంది' అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.

### గత ప్రభుత్వంలో పరిశ్రమలు మూతపడ్డాయి

గత పాలనలో పరిశ్రమలు మూతపడ్డాయని .. పారిశ్రామికవేత్తలు రాష్ట్రం నుంచి పారిపోయారని ముఖ్యమంత్రి అన్నారు. ఈ అంశంపై సీఎం మాట్లాడుతూ"చెత్త నుంచి సంపద సృష్టించడమే ఇప్పుడు కొత్త విధానం. కొత్తగా ఏర్పాటు అవుతున్న కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్లు దీనిని అందిపుచ్చుకోవటం సంతోషదాయకం. దీనిద్వారా రాష్ట్రంలోని రైతులకు ప్రయోజనం కలుగుతుంది. పారిశ్రామిక పార్కుల్లో విద్యుత్, నీళ్లు, రహదారులు వంటి సదుపాయాలను ఏర్పాటు చేస్తున్నాం. ఉద్యోగాలు ఇవ్వటం కాదు... పారిశ్రామికవేత్తగా చేస్తామని చెప్పి ఇప్పుడు దానిని నిరూపిస్తున్నాం. సమస్యల సుడిగుండంలో ఉన్న రాష్ట్రంలో 17 నెలల క్రితం పాలనా పగ్గాలు చేపట్టాం. ధ్వంసమైన ఏపీ బ్రాండ్‌ను పునరుద్ధరిస్తున్నాం' అని సీఎం వివరించారు. గత పాలకులు పీపీఏలు రద్దు చేశారు. కరెంటు వాడుకోకుండానే రూ.9 వేల కోట్ల ప్రజాధనం చెల్లించారు. ఆ నిధులు వృధా కాకుండా ఉండి ఉంటే రాష్ట్రంలో అనేక ప్రాజెక్టులు కట్టుకునే వాళ్లం. అన్ని విధాలుగా గత పాలకులు రాష్ట్రాన్ని విధ్వంసం చేశారు. గత ప్రభుత్వంలో ఛలోఛలో అని పారిశ్రామిక వేత్తలు రాష్ట్రం నుంచి వెళ్లిపోతే... ఇప్పుడు భలేభలే అంటూ రాష్ట్రానికి వస్తున్నారు. విశాఖకు లక్ష కోట్ల పెట్టుబడితో గూగుల్ కంపెనీ వస్తోంది. ఇదీ కూటమి ప్రభుత్వంపై కంపెనీలకు ఉన్న విశ్వాసం. కేంద్రం ఏ పాలసీ తీసుకొచ్చినా దాన్ని మొదట అమలు చేస్తోంది ఏపీనే. ప్రధాని మోదీ ఏది మొదలు పెట్టినా ఏపీలో తక్షణం అమలు చేస్తున్నాం. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రభుత్వానికి పూర్తి సహకారం ఇస్తున్నారు. పట్టు వదలని విక్రమార్కుడిలా మంత్రి లోకేష్ పనిచేస్తూ సాధించి తీసుకువస్తున్నారు. అని సీఎం స్పష్టం చేశారు.

### 2026నాటికి వెలుగొండ ద్వారా జిల్లా కు నీళ్లు ఇస్తాం.

రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతాలపై ప్రత్యేక శ్రద్ధపెట్టా. ఈ ప్రాంతాలకు పరిశ్రమలు, నీళ్లు తీసుకొస్తాం. అన్ని ప్రాంతాలకు పరిశ్రమలు, నీళు విస్తరించాల్సి ఉంది. 2026లో వెలిగొండ పూర్తి చేసి నీళ్లిస్తాం. కనిగిరి ఇక కనకపట్నం అవుతుంది. కనిగిరి, యర్రగొండపాలెం, గిద్దలూరు, మార్కాపురం ప్రాంతాల్లో కరవు అధికంగా ఉంటుంది. ఈ నియోజకవర్గాలకు నీళ్లిస్తామని హామీ ఇచ్చాం.. దాన్ని త్వరలోనే నెరవేరుస్తాం. 2019లో అధికారంలోకి రాకపోవడం వల్ల ప్రాజెక్టు ఆలస్యమైపోయింది. శ్రీశైలం నుంచే కాదు గోదావరి నీళ్లు కూడా ఈ ప్రాంతానికి తెస్తాం. వైకుంఠపాళి వల్లే ప్రజల కష్టాలు తీరకుండా అలాగే ఉండిపోయాయి. భవిష్యత్తులో ఇది జరక్కూడదు' అని ముఖ్యమంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి, ఏపీఐఐసీ చైర్మన్ రామరాజు, జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు, దామచర్ల జనార్దన్ రావు, గొట్టిపాటి లక్ష్మి, మరియు కలెక్టర్ పి రాజబాబు ఎస్పీ హర్షవర్ధన్ రాజు, కనిగిరి ఆర్డీవో కేసు వర్ధన్ రెడ్డి కనిగిరి డిఎస్పి సాయి ఈశ్వర యశ్వంత్ తాసిల్దార్ ఉషా ,ఎంపీడీవో జీవీ కృష్ణారావు ,మరియు జిల్లా అధికారులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వేమూరి రామయ్య, పి ఏ సి ఎస్ చైర్మన్ పరిమి ఈశ్వరయ్య, పువ్వాడి నాగరాజు, కసిరెడ్డి హనుమారెడ్డి, కరణం తిరుపతిరావు తెలుగు యువత నాయకులు నాగేంద్రబాబు, కోటపాటి రామారావు తదితరులు పాల్గొన్నారు.

# ఎ.సి.బి.కి చిక్కిన అవినీతి తిమింగలం

**దేవరాపల్లి ప్రజలకు చేరువ ప్రతినిధి**

అనకాపల్లి జిల్లా దేవరాపల్లి మండలం, పెదనందిపల్లి గ్రామానికి చెందిన యస్. అమ్మతల్లినాయుడు బావకు చెందిన వ్యవసాయ భూమిని రెవిన్యూ రికార్డులలో మ్యుటేషన్ చేసి, ఈ-పాస్ బుక్ ఇచ్చినందుకు గాను అనకాపల్లి జిల్లా, దేవరపల్లి మండలం, యం. అలమంద గ్రామ సచివాలయంలో గ్రామ రెవిన్యూ అధికారిగా పనిచేయుచున్న చుక్క సూర్యనారాయణ సదరు యెస్. అమ్మతల్లి నాయుడు వద్దనుండి రూ. 20,000/-లంచంగా



డిమాండు చేసినారు. అయితే సదరు యస్. అమ్మతల్లి నాయుడుకు ఆ లంచం డబ్బులు ఇవ్వడం ఇష్టంలేక, సదరు గ్రామ రెవిన్యూ అధికారిపై విశాఖపట్నం ఎ.సి.బి అధికారులకు ఫిర్యాదు చేసినాడు. విశాఖపట్నం ఎ.సి.బి అధికారులు, అతని ఫిర్యాదును వారి ఆఫీసు క్రైం. నెం. 9/%=జు-ఖ్రా%/2025, అవినీతి నిరోధక (సవరణ) చట్టం- 2018 సెక్షన్ 7 క్రింద కేసుగా నమోదు చేసి, సదరు గ్రామ రెవిన్యూ అధికారి, ఆ లంచం డబ్బులను, ఫిర్యాదు దారుడి వద్దనుండి ఈ రోజు అనగా తేది. 11.11.2025 నాడు తీసుకొంటుండగా, రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని, అరెస్టు చేసినారు.అరెస్టు కాబడిన సదరు అధికారిని విశాఖపట్నంలోని ఎ.సి.బి. ప్రత్యేక న్యాయస్థానంలో రేపు హాజరు పరచనున్నారు.

రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలలో ఏదైనా అవినీతి జరుగుచున్నట్లయితే, సదరు సమాచారాన్ని ఎవరైనా సంభందిత జిల్లా ఎ.సి.బి అధికారులకు కాని లేదా ఎ.సి.బి. టోల్ ఫ్రీ నెంబరు 1064 లేదా ఎ.సి.బి మొబైల్ నెం. 94404 40057 .%ఎశీఎజూశ్రీఖఅత్ం-ఖఎఎఖజూ.స్త్రశీజ.అఅ% తెలియపరచవచ్చు.ప్రజా పౌర సంభందాల అధికారి, ప్రధాన కార్యాలయం, అవినీతి నిరోధక శాఖ, ఆంధ్రప్రదేశ్

# ముఖ్యమంత్రి కి స్వాగతం పలికిన ఎమ్మెల్యే... ఇంటూరి నాగేశ్వరరావు

**కందుకూరు, నవంబర్ 11:-ప్రజలకి చేరువ ప్రతినిధి**



కనిగిరి నియోజకవర్గం పీసీపల్లి మండలం లింగన్నపాలెంలో మంగళవారం ఎంఎస్ఎంఈ పార్క్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విచ్చేశారు. ఈ సందర్భంగా కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు , ముఖ్యమంత్రి ని కలిసి స్వాగతం పలికారు. రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటుచేస్తున్న ఎం ఎస్ ఎం ఈ పార్కుల ద్వారా నిరుద్యోగ యువతకు ఎంతో మేలు జరుగుతుందని, తద్వారా ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ఎమ్మెల్యే నాగేశ్వరరావు పేర్కొన్నారు. ప్రతి నియోజకవర్గంలో ఎం ఎస్ ఎం ఈ పార్కు ఏర్పాటు చేస్తున్నారని, త్వరలో కందుకూరు నియోజకవర్గంలో కూడా ఇలాంటి పార్కు ఏర్పాటు కాబోతుందని ఎమ్మెల్యే తెలిపారు.

# చిన్నారుల భవిష్యత్తుకై దత్తత కార్యక్రమం

**చీడికాడ ప్రజలకు చేరువ ప్రతినిధి**

చిన్నారుల భవిష్యత్తుకై దత్తత కార్యక్రమాన్ని నిర్వహించినట్లు జిల్లా మహిళా సంక్షేమ శాఖ డి సి పి యు పి మంగ తెలిపారు. మంగళవారం అనకాపల్లి జిల్లా చీడికాడ మండలంలోని జి కొత్తపల్లి గ్రామంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ, జిల్లా బాలల సంరక్షణ విభాగం ద్వారా "జాతీయ దత్తత అవగాహన మాసోత్సవాల్లో" నవంబర్ 1 నుండి 30 వరకు అనేక రకాల కార్యక్రమాలు పెట్టటం జరుగుతుందనీ ఆమె తెలిపారు. జిల్లాలో గల "ప్రత్యేక అవసరాలు" గల పిల్లలను గుర్తించి వారిని అధికారిక దత్తత ప్రక్రియ ద్వారా దత్తత ఇచ్చే విధంగా చేయటం దీని ముఖ్య ఉద్దేశ్యం మన్నారు.దీనిలో భాగంగా చీడికాడ మండలం జి కొత్తపల్లి సచివాలయం లో పిల్లలకు దత్తత కార్యక్రమం పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వి శ్యాంసుందర్రావు, సర్పంచ్ కె సూర్యనారాయణ, ఏవో-శ్రీనివాస్,మాజీ సర్పంచ్ పైడి నాయుడు, మాజీ ఎంపీపీ భర్త కె అప్పలనాయుడు, డిస్టిక్ మెంటల్ హెల్త్ సైకాలజిస్ట్ బి. అనిల్ కుమార్,మహిళ పోలీస్ ఎన్ సంతోష్



కుమారి, డిసిపిఓ పి మంగ, అంగన్వాడీ కార్యకర్త. డి లక్ష్మి .మాట్లాడుతూ ప్రత్యేక అవసరం గల పిల్లలను గుర్తించి వారిని దత్తత ఇచ్చేవిధంగా అవగాహన కల్పిస్తున్నాం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో , సామాజిక కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా మౌలానా అబ్దుల్ కలాం జయంతి వేడుకలు




**కందుకూరు ప్రజలకి చేరువ ప్రతినిధి**

కందుకూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆదేశాలతో భారత రత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా మౌలాన్ అబ్దుల్ కలాం ఆజాద్ విగ్రహానికి పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు పార్టీ నాయకులతో కలిసి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుడిగా, తొలి విద్యాశాఖ మంత్రిగా దేశానికి ఆయన అందించిన సేవలు చిరస్థాయిగా నిలిచిపోయాయని పార్టీ నాయకులు కొనియాడారు.ఈ కార్యక్రమంలో పట్టణ ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు సయ్యద్ అహ్మద్ భాషా, పార్టీ నాయకులు షేక్ సలాం, షేక్ రూబీ, సయ్యద్ జియావుద్దీన్ షేక్ నజీర్, నజీర్, నాయబ్ రసూల్, షేక్ ఖలీల్, భాష, వలి భాష ఇతర నాయకులు పాల్గొన్నారు.

# తెలుగు సాహిత్యానికి తీరని లోటు అందేశ్రీ మృతి

**- ప్రజా గాయకుడు కాటపల్లి అప్పారావు**

**దేవరాపల్లి, ప్రజలకు చేరువ ప్రతినిధి**

ప్రజాకవి, ప్రజా గాయకుడు అందెశ్రీ మృతి తెలుగు సాహిత్యానికి , తెలుగు ప్రజలందరికీ తీరని లోటని అంబేద్కర్ ఆశయ సాధన సంఘం మండల అధ్యక్షులు, ప్రజా గాయకుడు కాటపల్లి అప్పారావు ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ అతని జీవిత కాలంలో సమాజ శ్రేయస్సు కోసం అనేక పాటలు పాడి తెలుగు నేలకు అందించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఆయన పాడిన పాటల్లో ముఖ్యంగా మాయమై పోతున్నాడమ్మా మనిషన్న వాడు మచ్చుకైనా లేడు చూడు మానవత్వం ఉన్నవాడు, కొమ్మ చెక్కితే బొమ్మరా అని కొలిచే మొక్కితే అమ్మరా, జయ జయహే తెలంగాణ అనే పాట ప్రజల గుండెల్లో నిలిచిపోయిందని కాటపల్లి నెమరు వేసుకున్నారు. సామాజిక సమస్యల మీద అందెశ్రీ రచించిన పాటల్లో పల్లెతనం ఆవహించుకుని ఉంటుందన్నారు. పల్లె బతుకును పాటగా అల్లడం ద్వారా ఆయన ఈ మట్టి మీద, మనుషుల మీద తనకున్న ప్రేమ, మమకారాన్ని అక్షరాల్లో చూపించాడని పేర్కొన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపం తెలిపారు.



# గ్రానైట్ క్వారీ అనుమతులు రద్దు చేయాలి.

**- చిన గోర్రిగెడ్డ గిరిజన మంచినీటి సమస్య పరిష్కారం చేయాలి**
**- కలుషిత నీరు వాటర్ బాటిల్లో తోధర్నా**

**మాడుగుల ప్రజలకి చేరువ ప్రతినిధి**
గ్రానైట్ క్వారీ అనుమతులు రద్దు చేయాలంటూ గిరిజనులు కలిసిత నీటి బాటిల్లతో ధర్నా చేపట్టారు. సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.అనకాపల్లి జిల్లా మాడుగుల మండలం ఆవురువాడ పంచాయతీ హెక్టర్లు 5-220 పరిధిలో మెన్సర్ అటార్నీ ఎంటర్ప్రైజెస్ పర్యావరణ అనుమతి సభ నర్సీపట్నం ఆర్డిఓ వి వి రమణ ఎన్విరాన్మెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పైడి వెంకట ముకుందరావు పొల్యూషన్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఇప్పటికే ఆవురువాడ పంచాయతీ పరిధిలో 6 ఆరు కలర్ గ్రానైట్ క్వారీలు, వల్ల గొర్రెగడ్డ సీతబందలి.తుమ్మవానిపాలెం గ్రామాల్లో ఉన్నాయి. ఈ గ్రామాల్లో చేతిపంపులు గతంలో 40అడుగులకే నీరు వచ్చేది నేడు బోరుబావులన్నీ ఇంకిపోయాయని. 200 మీటర్లు రిగ్గు తీసినా పొల్యూషన్ నీరే వస్తుందనీ. సీతబందలి పోతురాజు గడ్డ. కాంగులగెడ్డ. కిర్రిమానుగెడ్డ సంవత్సరం రోజులు పాటు నిరంతరం పారేది. చిన్న గొర్రెగడ్డ రిజర్వాయర్ ని మొత్తం వ్యర్థాలతో కప్పేస్తుంది నేడు ఈ క్వారీల వల్ల ఈ గెడ్డ మొత్తం ఎండిపోయింది. దీంతోపాటు కలుషిత నీరు తాగడం వల్ల కిడ్నీలు మరియు జ్వరాలతో ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం క్వారీ ప్రభావిత ప్రాంతాల్లో సిఎస్ఆర్ ఫండ్స్ నుండి కోట్ల రూపాయలు ఖర్చు పెడతామని గ్రామ సభలో నర్సీపట్నం ఆర్డీవో అధ్యక్షతన ప్రతిపాదన చెప్తున్నారు. ఇప్పటికే ఐదు గ్రానైట్ క్వారీలు ఉన్నాయి ఒక్క పైసా కూడా సి ఎస్ ఆర్ ఫ్రెండ్స్ నుండి మినరల్ వాటర్ ప్లాంట్



పెట్టలేదు. మెడికల్ క్యాంపులు పెట్టలేదు. రోడ్డు పక్కన మొక్కలు నాటే కార్యక్రమం కూడా చేయలేదు. నేడు అధికారులు ఈ ప్రాజెక్టు వస్తే అనేక లాభాలు వస్తాయని చెప్పడాన్ని తీవ్రంగా ఖండించారు. ఇప్పటికైనా గొర్రెగెడ్డ గ్రామానికి మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని. నర్సీపట్నం ఆర్డిఓ స్వయానా గొర్రెగెడ్డ గ్రామస్తులు తెచ్చిన మంచినీరు పరిచయం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు కే గోవిందరావు. ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరట. నరసింహమూర్తి. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కె భవాని గ్రామస్తులు కింజ లక్ష్మి. సుర్ల కొండమ్మ కొండమ్మ అరకు అప్పారావు రాజబాబు కొండబాబు కొప్పల ఈశ్వరరావు పాల్గొన్నారు.

# జాగ్రత్తగా ఉండండి అనుమానాస్పద కదలికలను తెలియజేయండి

**- జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా**

**అనకాపల్లి ప్రజలకి చేరువ ప్రతినిధి**
దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన పేలుడు ఘటన నేపథ్యంలో, ఏవైనా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల భాగంగా జిల్లా వ్యాప్తంగా భద్రతా ఏర్పాట్లు మరింత కట్టుదిట్టం చేయాలని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా అధికారులను ఆదేశించారు.విశాఖపట్నం ఇన్వెస్టర్స్ సమ్మిట్‌ను దృష్టిలో ఉంచుకుని, జిల్లాలోని అన్ని పోలీస్ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండి, ముఖ్యంగా విశాఖ దిశగా వెళ్తున్న వాహనాలను పరవాడ, సబ్బవరం చెక్‌పోస్టుల వద్ద పూర్తిగా





తనిఖీ చేయాలని సూచించారు. రైల్వే స్టేషన్లు, బస్ స్టాండ్లు, ప్రధాన కూడళ్లలో పోలీస్ సిబ్బంది స్పష్టంగా కనిపించే విధంగా తనిఖీలు జరపాలని ఎస్పీ ఆదేశాలు జారీ చేశారు.జిల్లా స్పెషల్ బ్రాంచ్ సిబ్బంది, స్థానిక పోలీసులు సమన్వయంతో సమాచార సేకరణను మరింత వేగవంతం చేయాలని సూచించారు.జిల్లా ప్రజలకు ఎస్పీ విజ్ఞప్తి చేస్తూ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. ఏవైనా అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు, వస్తువులు గమనిస్తే వెంటనే స్థానిక పోలీసులకు లేదా డయల్ 112 నంబర్‌కు కాల్ చేసి సమాచారం ఇవ్వండి. మీ సహకారం ద్వారానే మన జిల్లా సురక్షితంగా ఉంటుందన్నారు.

# మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు

**కనిగిరి : ప్రజలకి చేరువ**
ప్రతి బాలుడు విద్య నేర్చుకుంటే భారత్ బలపడుతుందిని మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు.జాతీయ విద్యా దినోత్సవమును పురస్కరించుకొని మంగళవారం కనిగిరి పట్టణంలోని నాలుగోవ వార్డు ప్రభుత్వ ఉర్దూ ప్రాథమికొన్నత పాఠశాలనందు ప్రభుత్వ మైనారిటీ శాఖ ఆదేశాల మేరకు విద్యా శాఖ, కె ఎస్ ఎం ఎడ్యుకేషన్ సొసైటీ, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ భారతదేశ తొలి విద్యామంత్రి, స్వాతంత్ర్య సమరయోధుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా ప్రతి సంవత్సరం నవంబర్ 11న



జాతీయ విద్యా దినోత్సవంగా జరుపుకుంటారని అన్నారు. విద్య అనేది కేవలం పుస్తక జ్ఞానం మాత్రమే కాదని మనిషి వ్యక్తిత్వాన్ని, మనసును సమాజాన్ని మలిచే శక్తి అని అన్నారు.విద్య ద్వారా ప్రతి వ్యక్తి చైతన్యవంతుడవుతాడని, సమాజ అభివృద్ధి దిశగా ముందడుగు వేయగలడని పేర్కొన్నారు.మౌలానా అబుల్ కలాం ఆజాద్ దేశ విద్యా వ్యవస్థకు పునాది వేసిన గొప్ప విద్యావేత్త అని, ఆయన స్ఫూర్తితో ప్రతి విద్యార్థి విద్యలో కృషి చేయాలని,ఉపాధ్యాయులు విద్యార్థుల్లో జ్ఞానోదయాన్ని కలిగించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వక్తలు విద్య ప్రాముఖ్యతపై అవగాహన నిర్వహించారు.అనంతరం ఉర్దూ పాఠశాలల ఉపాధ్యాయులైన ఎస్ కె సనావుల్లా,షహనాధ్ బాను,మూడవ వార్డు ఉర్దూ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పఠాన్ జైనాబి, పి ఎం శ్రీ ప్రభుత్వ బాలికల పాఠశాల ఉపాధ్యాయురాలు హాని ఫున్నిసా లను ఘనంగా సన్మానం చేసి పిల్లలకు స్వీట్స్ పంపిణి చేశారు.ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ కె సనావుల్లా, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ మంద్రు రమేష్ బాబు, ఉపాధ్యాయులు నారాయణ, పవన్ కుమార్, అనురాధ, వసంత కుమారి తదితరులు పాల్గొన్నారు.

# నేడు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ పై వైస్సార్సీపీ నిరసన ర్యాలీ

**- నియోజకవర్గ ఇన్చార్జి బుర్రా**

**కందుకూరు ప్రజలకి చేరువ ప్రతినిధి**



కూటమి ప్రభుత్వం వైద్య కళాశాలలను ప్రైవేటుపరం చేస్తున్నందుకు నిరసనగా వైసిపి గురువారం నిరసన ర్యాలీ చేపట్టినట్లు నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే బుర్ర మధుసూదన్ యాదవ్ తెలిపారు.కందుకూరు అంబేద్కర్ విగ్రహం , ఓవీ రోడ్డు మీదుగా ,డాక్టర్ బాబు జగజ్జివన్ రావు విగ్రహం సెంటర్ నుండి, ఎమ్మార్వో ఆఫీసు సెంటర్ నుండి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు.ఈ కార్యక్రమనికి నియోజకవర్గ రాష్ట్ర,జిల్లా, మండల,పట్టణ, గ్రామ అనుబంధ విభాగ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, కార్పొరేటర్లు , వార్డు ఇంచార్జి లు, వివిధ అనుబంధ విభాగాల సభ్యులు, సోషల్ మీడియా సైనికులు, గ్రామ,వార్డు స్థాయి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొనాలని కోరారు.

# ప్రజా ఉద్యమం ర్యాలీని జయప్రదం చేయండి"

**- దద్దాల**

**కనిగిరి : ప్రజలకు చేరువ ప్రతినిధి**
పట్టణంలో రేపు జరగనున్న ప్రజా ఉద్యమ ర్యాలీకి కనిగిరి నియోజకవర్గంలోని ఆరు మండలాల




నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ్ దుద్దాల నారాయణ్ యాదవ్ కోరారు.కూటమి ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో సాధించిన 17 మెడికల్ కళాశాలలను ప్రైవేటుపరం చేసి, వైద్య విద్యను దూరం చేయడంతో పాటు, పేదలకు వైద్యం కూడా దూరం చేయాలనే దుర్బుద్ధితో వ్యవహరిస్తున్న విషయం తెలిసిందే!కూటమి ప్రభుత్వపు మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను అడ్డుకునేందుకు ఉద్యమ పోరు మరింత ఉధృతం చేసేందుకు,బుధవారం చేపట్టనున్న "వైయస్సార్సీపీ ప్రజా ఉద్యమం" ర్యాలీలలో వైయస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాసంఘాల నాయకులు,మేధావులు, విద్యావేత్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి, పాల్గొని, జయప్రదం చేసి ప్రభుత్వంపై మరింత ఒత్తిడి తెచ్చేందుకు అందరి సహాయ సహకారాలు కొనసాగించాల్సిందిగా కోరారు.

# శాస్త్రీయ విద్యకు ఆద్యుడు అబుల్ కలామ్ ఆజాద్

**కందుకూరు : ప్రజలకి చేరువ**
భారతదేశంలో శాస్త్రీయ విద్యా విధానానికి ఆద్యుడు, స్వతంత్ర భారత మొట్టమొదటి విద్యాశాఖ మంత్రి అబుల్ కలాం



ఆజాద్ గారని టిఆర్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ షేక్ నాగూర్ వలి అన్నారు. మంగళవారం సాయంత్రం టి ఆర్ ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో భారతరత్న, అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ షేక్ నాగూర్ వలి మాట్లాడుతూ ,ఆధునిక భారతదేశంలో లౌకిక విద్యా విధానానికి పెద్ద పీట వేసిన మహనీయుడు అబుల్ కలాం ఆజాద్ అన్నారు. ఆయన జన్మదినాన్ని జాతీయ విద్యా దినోత్సవంగా, మైనార్టీల సంక్షేమ దినోత్సవం గా ప్రభుత్వం జరపడం ముదావహమన్నారు. విద్య ఒక మహత్తరమైన శక్తని అది సంపూర్ణంగా దేశ ప్రజలకు అందినప్పుడే అభివృద్ధి ఫలాలు సాకారం అవుతాయని ప్రగాఢంగా విశ్వసించార న్నారు. నేటి విద్యార్థులు మౌలానా అబుల్ కలాం ఆజాద్ అడుగుజాడల్లో నడవవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని షేక్ నాగూర్ వలి సూచించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది ,విద్యార్థులు పాల్గొని ఆజాద్ కి ఘనంగా నివాళులర్పించారు.లి

# 16న మహా పుష్పయాగం కార్యక్రమం

**చంద్రశేఖరపురం : ప్రజలకి చేరువ**
మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన మిట్టపాలెం నారాయణస్వామి ఆలయంలో ఈనెల 16వ తేదీ ఆదివారం మహా పుష్ప యాగం నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహక అధికారి గిరిరాజు నరసింహ బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్తీక మాసం సందర్భంగా 16వ తేదీ ఆదివారం సాయంకాలం 6 గంటలకు నారాయణస్వామి దేవస్థానంలో శ్రీదేవి, భూదేవి సమేత




విష్ణుమూర్తి స్వామి వాళ్ళ పుష్ప యాగం నిర్వహిస్తున్నామన్నారు. స్వామివారికి ప్రత్యేక అలంకరణతో పాటు ఆలయ ప్రాంగణంలో వివిధ సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కావున భక్తులు హాజరై స్వామి వారి కృపకు పాత్రులు కావాలని ఇ సందర్భంగా కోరారు.

# మాలకొండ రెడ్డి కి సంతాపం తెలిపిన వైసిపి నాయకులు

**- వైసిపి నాయకులు**

**కనిగిరి ప్రజలకు చేరువ ప్రతినిధి**
అన్నెం మాలకొండారెడ్డి మృతి చెందడం తో స్టేట్ ఆర్టిఏ వింగ్ సెక్రటరీ పిల్లి తిరుపతిరెడ్డి సంతాపం తెలిపారు. కోటపాడు పంచాయితీ గ్రామ



సర్పంచ్ అన్నెం కొండారెడ్డి తండ్రి మాలకొండారెడ్డి అనారోగ్యంతో మరణించిన విషయం స్థానిక నాయకుల ద్వారా తెలియగా వారి పార్థివ దేహానికి పూల మాల వేసి నివాళులర్పించి సంతాపం తెలియజేసారు.పార్టీకి ఆయన చేసిన సేవలు గుర్తుచేసుకుంటూవారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.జిల్లా కార్యాచరన కార్యదర్శి కాటా మాధవరావు మాజీ యూత్ అధ్యక్షులు జ్యేష్ఠ వేణు కుటుంబ సబ్యలు మృతికి సంతాపం తెలిపి నివాళు లర్పించారు.

# టిడిపి తీర్థం పుచ్చుకున్న వైసిపి ఎంపీపీ..



**కనిగిరి : ప్రజలకి చేరువ ప్రతినిధి**
కనిగిరి ఎంపీపీ దంతులూరి ప్రకాశం టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. వైసిపి పార్టీ తరఫున గత ఎన్నికల్లో బరిలో దిగి ఎంపీపీగా కొనసాగుతున్నారు. అయితే వైసిపి పార్టీలో నెలకొన్న సమస్యలు అవలంబిస్తున్న తీరుకు విరక్తి చెంది తన అనుచరులతో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. వారికి పార్టీ అధినేత కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ అభివృద్ధితోపాటు ప్రజాసమస్యల పరిష్కరించే దిశగా కృషి చేయాలని పార్టీ అధినేత చంద్రబాబు ఎంపీపీకి కండువా కప్పి సూచించారు.

# మెడికల్ కాలేజీలు ప్రైవేటికరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ

**కనిగిరి ప్రజలకి చేరువ ప్రతినిధి**
ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, ప్రకాశం జిల్లా వైయస్ఆర్ సీపీ అధ్యక్షులు బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి మరియు కనిగిరి నియోజకవర్గం వైయస్ఆర్ సీపీ ఇంచార్జి డా" దద్దాల నారాయణ యాదవ్ పిలుపు




మేరకు, కనిగిరి మండల వైయస్ఆర్ సిపి అధ్యక్షులు మడతల కస్తూరి రెడ్డి సూచనల తో మెడికల్ కాలేజీలప్రైవేటీకరణకు వ్యతిరేకంగా"కోటి సంతకాల సేకరణకార్యక్రమంలో సర్పంచ్ సిహెచ్ తిమ్మయ్య, వైస్ ప్రెసిడెంట్ వెంకటరెడ్డి, వైస్ ఎంపీపీ లక్కిరెడ్డి తిరుపతిరెడ్డి, అల్లూటపల్లి కొండారెడ్డి, మాధవరెడ్డి, ఆవుల భాస్కర్ రెడ్డి, ఆవుల కృష్ణారెడ్డి, దేవి రెడ్డి కృష్ణారెడ్డి, మడతల వెంకటేశ్వర్ రెడ్డి,రమేష్, వినుకొండ బాలయ్య, చిన్న నారాయణ, పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# సాంస్కృతిక వికాసానికి జలమే ఆధారం

**– వెంగళాయపాలెం చెరువును ప్రారంభించిన కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్**

ప్రజలకి చేరువ ప్రతినిధి

వెంగళాయపాలెం గ్రామంలో రూ. 1.20 కోట్లతో నిర్మించిన 21 ఎకరాల చెరువును కేంద్ర కమ్యూనికేషన్లు, గ్రామీణ అభివృద్ధి శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్ర శేఖర్, జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి కందుల దుర్గేష్ లతో కలిసి కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ మంగళ వారం ప్రారంభించారు. కొండవాగు నీటి ప్రవాహం ఈ చెరువుకు ప్రధాన నీటి వనరు. చెరువు వద్ద స్థానిక విఘ్నేశ్వరుడు, పోలేరమ్మ అమ్మవారి, ఆలయాన్ని మంత్రులు, అతిథులు దర్శించుకున్నారు. నక్షత్ర వనంలో మొక్కలను నాటారు. వాకింగ్ ట్రాక్ పై నడిచి పరిశీలించారు. పునరుద్ధరించిన బావిని, చిన్నారులకు ఏర్పాటు చేసిన పార్కు, వ్యాయామానికి ఏర్పాటు చేసిన పార్కును, ఓపెన్ ఎయిర్ థియేటర్ ను పరిశీలించారు. అనంతరం మీడియా తో మాట్లాడుతూ సాంస్కృతిక వికాసానికి జలమే ఆధారమన్నారు. వాటర్ షెడ్ కార్యక్రమం, ప్రధాన మంత్రి సించయతీ యోజన ప్రధాన మంత్రి ప్రేరణతో అమలు చేయడం జరుగుతుందన్నారు. వెంగళాయపాలెంలో పురాతన చెరువును పునరుద్ధరించడం జరిగిందని అన్నారు. జల సంరక్షణ కార్యక్రమాలు వలన భూగర్భ జలాలు పెరగడమే కాకుండా మట్టి సారవంతంగా మారుతుందని చెప్పారు. భూగర్భ జలాలు ఉపరితల నీరు ఎక్కువ అవుతుందని పేర్కొన్నారు. జల సంరక్షణ కార్యక్రమాలు వలన సుస్థిర ఆర్థిక వ్యవస్థకు దోహదం చేస్తుందని అన్నారు. వెంగళాయపాలెం చెరువు ఆదర్శంగా ఉందని, ఈ నమూనాను దేశ వ్యాప్తంగా ఇతర ప్రాంతాల్లో అమలు చేయుటకు కృషి చేస్తామని తెలిపారు. దీని ద్వారా ప్రజలకు మంచి ఆరోగ్యం, సాంస్కృతిక వికాసానికి దోహదం అవుతుందని చెప్పారు. బహుళార్థ ప్రయోజనకారిగా ఇటువంటి చెరువు నమూనాలు ఉపయోగపడతాయని తెలిపారు.



ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంచి ఆలోచనా విధానంతో అడుగులు వేస్తూ అభివృద్ధి సాధిస్తూ ఆదర్శంగా ఉంటున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో శాసన సభ్యులు బూర్ల రామాంజనేయులు, గల్లా మాధవి, నసీర్ అహ్మద్, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్ మాధవ్, కేంద్ర ప్రభుత్వ భూ వనరుల విభాగం కార్యదర్శి మనోజ్ జోషి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎం శశిభూషణ్ కుమార్, కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ జాయింట్ సెక్రెటరీ నితిన్ కడే, రాష్ట్ర పంచాయతీ రాజ్ సంచాలకులు మైలవరపు కృష్ణ తేజ, జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, గ్రామీణ అభివృద్ధి శాఖ వాటర్ షెడ్ విభాగం సంచాలకులు వై.వి.కె. షణ్ముఖ కుమార్, జాయింట్ కమిషనర్ శివరాం, వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన డాక్టర్ గోపిరెడ్డి.

ప్రజలకి చేరువ ప్రతినిధి



భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ 137 వ జయంతి సందర్భంగా వైయస్సార్సీపీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన పల్నాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్,నరసరావుపేట మాజీ శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి పట్టణ అధ్యక్షులు షేక్ కరీముల్లా టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నిడమనూరి సురేంద్ర,టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ అచ్చి శివ కోటి మైనార్టీ నాయకులు సయ్యద్ ఖాదర్ బాషా వైయస్సార్సీపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కనక పుల్లారెడ్డి రాష్ట్ర ఇంటలెక్చువల్ విభాగం కార్యదర్శి స్వామి మాస్టారు రాష్ట్ర యూత్ సెక్రెటరీ బుజ్జి పల్నాడు జిల్లా మున్సిపల్ వింగ్ అధ్యక్షులు షేక్ రహమాన్ 6వ వార్డు ఇంచార్జ్ జాఫర్ మార్క్ మాజీ కౌన్సిలర్ మస్తాన్ వలి ,పొదిలే ఖాజా ,1వ వార్డు మస్తాన్ ,వీరేంద్ర గారు,2వార్డ్ నాయకులు షబ్బీర్ లడ్డు భాష 8వ వార్డ్ నాయకులు ఖాజా షేక్ ఖాదర్ బాషా ,రబ్బాని ,బబ్లు మైనార్టీ నాయకులు పాల్గొన్నారు

# ఏపీ రాష్ట్రానికి డ్రైవింగ్ శిక్షణ కేంద్రాలు మంజూరు

ప్రజలకి చేరువ ప్రతినిధి



ఏపీ రాష్ట్రానికి 53 డ్రైవింగ్ శిక్షణ కేంద్రాలు, 5 ప్రాంతీయ శిక్షణ కేంద్రాలను కేంద్ర రవాణా, జాతీయ రహదారుల శాఖ మంజూరు చేసింది. 10 లక్షల జనాభాకు ఒకటి చొప్పున డ్రైవింగ్ శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నారు. ఉత్తరాంధ్ర, రాయలసీమలో ఒకటి చొప్పున, కోస్తాలో 3 ప్రాంతీయ శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. వీటిలో టూవీలర్, కార్లు, భారీ వాహనాల శిక్షణ పూర్తి చేసుకుంటే రవాణా శాఖ కార్యాలయంలో పరీక్ష లేకుండా నేరుగా లైసెన్స్ అందిస్తారు.

# జిల్లా మొత్తం అప్రమత్తంగా ఉండండి. ఎస్పి

**– ఢిల్లీ పేలుళ్ల ఘటన నేపథ్యంలో జిల్లా పోలీసు యంత్రాంగాన్ని జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్, ఐపీఎస్ అప్రమత్తం చేశారు.జిల్లా వ్యాప్తంగా విస్తృత తనిఖీలు జిల్లా పోలీసు అధికారులు, నిర్వహిస్తున్నారు.**

**– తనిఖీలను స్వయంగా పరిశీలించిన జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్, ఐపీఎస్ పర్యవేక్షించారు.**

**– బాపట్ల, చీరాల పట్టణాలలోని రైల్వే స్టేషన్లలో జరుగుతున్న తనిఖీలను స్వయంగా పరిశీలించిన జిల్లా ఎస్పీ**

**– ముందస్తు భద్రతాచర్యలలో భాగంగా తనిఖీలు నిర్వహిస్తున్నాము అన్నారు.**

**– పోలీస్ శాఖ నిర్వహిస్తున్న తనిఖీలకు ప్రజలు సహకరించాలని**

**– జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్, ఐపీఎస్ కోరారు.**

ప్రజలకి చేరువ ప్రతినిధి

దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోట మెట్రో రైల్వే స్టేషన్ సమీపంలో జరిగిన పేలుళ్ల ఘటనను దృష్టిలో ఉంచుకుని, బాపట్ల జిల్లా వ్యాప్తంగా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలలో భాగంగా జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్, ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు.రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు, ప్రధాన కూడళ్లలో తనిఖీలు నిర్వహించగా, ప్రధాన రహదారులపై వాహన తనిఖీలు కూడా చేపట్టారు. బాపట్ల, చీరాల రైల్వే స్టేషన్లలో, జాతీయ రహదారి 216 పై మరియు ప్రధాన కూడళ్లలో జరుగుతున్న తనిఖీలను సోమవారం రాత్రి జిల్లా ఎస్పీ స్వయంగా పరిశీలించారు. ప్రయాణికులను, వారి లగేజీలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, ఎవరైనా వ్యక్తుల కదలికలు అనుమానాస్పదంగా ఉంటె వారిని విచారించాలన్నారు. తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసు



అధికారులకు మరియు సిబ్బందికి పలు ఆదేశాలు జారీ చేశారు.ఢిల్లీలోని ఎర్రకోట మెట్రో రైల్వే స్టేషన్ ఆవరణలో జరిగిన పేలుడు ఘటన నేపథ్యంలో ముందస్తు చర్యలలో భాగంగా బాపట్ల జిల్లా పోలీసు యంత్రాంగాన్ని అప్రమత్తం చేసినట్లు ఎస్పీ గారు తెలిపారు. ప్రధాన కూడళ్లు, రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు, సినిమా హాళ్లు, వివిధ పార్కింగ్ ప్రదేశాలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నట్లు తెలిపారు.యాంటీ-సబ్వర్సివ్ చెక్‌లు కూడా నిర్వహిస్తున్నామని చెప్పారు. జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్ ల పరిధుల్లో ఈ తనిఖీలు జరుగుతున్నాయని, అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులు, ప్రదేశాలను బాంబ్ డిస్పోజల్ టీంలు మరియు పోలీసు జాగిలాల బృందాలతో తనిఖీ చేస్తున్నట్లు వివరించారు. ప్రధాన రహదారుల వెంట వాహనాలను కూడా క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నామని తెలిపారు.ముందస్తు చర్యల భాగంగా జిల్లా ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. పోలీసు అధికారులు, సిబ్బంది నిర్వహిస్తున్న తనిఖీలకు ప్రజలు సహకరించాలని జిల్లా ఎస్పీ కోరారు.ఈ కార్యక్రమంలో చీరాల డీఎస్పీ ఎం.డి. మోయిన్, చీరాల వన్‌టౌన్ సీఐ ఎస్. సుబ్బారావు, చీరాల రూరల్ సీఐ శేషగిరి, బాపట్ల పట్టణ ఎస్ఐ విజయ్ కుమార్, చంద్రావతి, జీఆర్పీ, ఆర్పీఎఫ్ పోలీసు అధికారులు, సిబ్బంది, జిల్లా బాంబ్ డిస్పోజల్ బృందం, జిల్లా పోలీసు కుక్కల బృందం తదితరులు పాల్గొన్నారు.

# 17 న చలో ఢిల్లీ విజయవంతం చేయండి- ఎమ్మార్పీఎస్

ప్రజలకి చేరువ ప్రతినిధి



చలో ఢిల్లీ విజయవంతం చేయడం ద్వారా దేశానికి ఎమ్మార్పీఎస్ ఒక దిక్సూచిలా నిలబడుతుందని ఎమ్మార్పీఎస్ అమరావతి మండల అధ్యక్షులు పేరు పోగు వెంకటస్వామి మాదిగ అన్నారు.ప్రతి గ్రామం నుంచి ఎమ్మార్పీఎస్ కార్యకర్తలను తరలించాలని కోరారు.ఒక్కొక్కరు ఒక్కో విద్యార్థినైనా తీసుకొని రావాలని మాదిగ సోదరులకు తెలిపారు.సామాజిక న్యాయం కోరుకునే అన్ని వర్గాల శక్తులను నవంబర్ 17న ఢిల్లీకి వచ్చేలా చూడండి అని పిలుపునిచ్చారు.

# ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు శ్రీ కాకతీయ జూనియర్ కాలేజీ విద్యార్థులు ముందడుగు

ప్రజలకి చేరువ ప్రతినిధి





శ్రీ కాకతీయ జూనియర్ %డ% డిగ్రీ కళాశాలల జాతీయ విద్యార్థి సేవా విభాగం విద్యార్థులు ది. 10/11/2025 నుండి 16/12025 వరకు లగడపాడు, కన్నెగండ్ల గ్రామాల్లో గ్రామ సర్పంచ్ తో పాటు అక్కడ ఉన్న ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలను భాగస్వాములను చేస్తూ అనేక అంశాలపై ర్యాలీలు అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమాలు విజయవంతం కావడానికి తమవంతు సహకారం అందించాలని అలాగే ప్రచార మాధ్యమాల ద్వారా ప్రచారం చేయడం ద్వారా ఎంతోమందికి అవగాహన కల్పించే అవకాశం కల్పిస్తారని కోరారు.

# మనిషి జీవితంలో మగవారికి ముసలితనం రావడానికి, ఆడవారికి ముసలితనం రావడానికి చాలా తేడాలు ఉన్నాయి..

ప్రజలకి చేరువ ప్రతినిధి

మగవాడు ముసలివాడు అవుతాడు, ఆడది పరిపక్వత చెందుతుంది.ఒకసారి పిల్లలకు పెళ్లిళ్లు చేశాక, వాళ్ళు ఆర్థికంగా నిలదొక్కుకున్న తర్వాత, మగవాడికి ఇంటిపెద్దగా వుండే గౌరవం, నిదానంగా తగ్గిపోతుంది.ఆ తర్వాత, అందరికీ అతనొక భారంగా, ఊరికే చిరాకుపడే వాడిగా, విసుగుకలిగించే వాడిగా, ఎప్పుడు ఏ విధంగా మసలుతాడో తెలియని వాడిగా కనిపిస్తాడు.ఒకప్పుడు అతను భార్యా,పిల్లల కోసం తీసుకున్న కఠినమైన నిర్ణయాలను, తర్వాత కాలంలో పిల్లలతో పాటు భార్య కూడా వాటిని విశ్లేషించడం, విమర్శించడం లాంటివి చేస్తారు ఏ పనీ సరిగా చేయలేదని తప్పులు పడుతూ వుంటారు. నిజంగా తప్పులు చేసివుంటే కుటుంబ పరిస్థితి మరోలా ఉండేదని వారు భావించరు.అదే ఒక ఆడ మనిషి చేస్తే, పిల్లలనుండి, కోడలు నుండి సానుభూతి లభిస్తుంది. ఎందుకంటే, ఆమె ద్వారా వారికి ఇంకా చాలా పనులు జరగాల్సి వుంటుంది కనుక.అంతేకాదు సరైన సమయంలో ఆమె తెలివిగా భర్త పరిధిలోనుంచి, పిల్లల పరిధిలోకి మారిపోతుంది.భర్త పెద్దవాడైపోతే, భార్య..కొడుకు కోడలి వైపు మొగ్గుచూపుతుంది. ఎందుకంటే, కొడుకు తన నుండి దూరం కాగూడదని, కొడుకు,కోడలు తనను బాగా చూసుకుంటూ వుండాలని.మగవాడు వయసులో వున్నప్పుడు ఎన్ని గొప్ప పనులు చేసినా, పెద్దయ్యాక ఆ గొప్పతనం అతనికి ఏవిధంగా కూడా ఉపయోగపడవు.అదే ఆడవాళ్లకు, అంతకుముందు చేసిన మంచి పనులు ఆమెకు గౌరవాన్నీ, గుర్తింపును యిస్తూనే వుంటాయి..ఎవరికైనా వంశ పారంపర్య ఆస్తులు లేదా పొలాలు వుంటే, వారి పరిస్థితి కొంత వరకు మేలుగ ఉంటుంది.కానీ, ముందుముందు ఆస్తుల విషయంలో ఇబ్బందులు లేకుండా పిల్లలకు పంచిపెడితే, మగవారి పరిస్థితి పూర్తిగా చేజారిపోతుంది కాబట్టి ముందుగానే ఆస్తులను పంచకూడదు.ఏదైనా హాస్పిటల్ కు పోయి చూడండి. ఎవరైనా ముసలాయన గానీ, ముసలావిడ గానీ చేర్చబడి వుంటే..చేర్చిన అతను మగవాడైతే (కూతురు తప్ప) మిగిలిన వారి కళ్ళలో తడి కనబడదు. అదే ఆడవాళ్ళ విషయంలో అయితే సింపతీ చూపిస్తారు.నీతి: ఒకసారి మగవాడు ముసలివాడైతే, ఇతరుల నుండి ఏమీ ఆశించకుండా జీవించడం నేర్చుకోవాలి.మగవాడు జీవితమంతా విద్యార్థి గానే వుంటాడు.నిజంగా, ఈ ప్రపంచంలో ఎవరూ, ఎవరికోసమూ చెందినవారై వుండరు అనే విషయాన్ని గ్రహించాలి.నిర్లిప్తంగా, ఇతరులపై ఆధారపడకుండా, స్వాభిమానంతో జీవించడం నేర్చుకోవాలి.నువ్వు ఇతరులకు చేసిన మేలు వంటి విషయాల ఊహలలో జీవించవద్దు.



కనీసం వాటి గురించి మాట్లాడనూ వద్దు.ఆఖరికి పురాతన గ్రంథాలలో కూడా... ముసలితనం వచ్చాక ఆడవాళ్ళు వానప్రస్త ఆశ్రమం గానీ, సన్యాస ఆశ్రమం గానీ తీసుకున్న ఉదాహరణలు లేవు. ఇవి మగవాళ్ళకి మాత్రమే వర్తిస్తాయి. జీవితంలోని దశలన్నీ మగవారికే చెప్పబడ్డాయి. వాటి ప్రాముఖ్యతను అర్థం చేసుకుంటే, మనకు తెలుస్తుంది.. మన పూర్వీకులు ఎంత ముందుజాగ్రత్తగా వ్యవహారించారో అని!! డా.శిరీష్ రాజే, మానసిక విశ్లేషకులు